క్లుప్తంగా

నష్టపోయిన పేదలకు న్యాయం చేయాలి



నినాదాలు చేస్తున్న నాయకులు

బెల్లంపల్లి: రోడ్డు వెడల్పు పేరుతో ఇళ్లు, షాపులు కోల్పోయిన నిరుపేదలకు మానవతా దృక్పథంతో న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు మహేష్‌కుమార్ డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ రమేశ్‌కు సోమవారం సమస్యలు విన్నవించి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కార్యాలయం ముందు నినాదాలు చేశారు. కొత్తగా బదిలీపై వచ్చిన కమిషనర్‌కు శాలువా కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు, బాధితులు పాల్గొన్నారు.

'ఇసుక అక్రమ దందా ఆపాలి'

కోటపల్లి: చెన్నూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే, మంత్రి వివేక్ వెంకటస్వామి కోటపల్లి మండలంలో జరిగే అక్రమ ఇసుక దందాలను ఆపాలని, లేదంటే ప్రజలు సరైన సమయంలో వివేక్‌వెంకటస్వామికి బుద్ధి చెప్తారని చెన్నూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాజా రమేశ్ అన్నారు. మండలంలోని ఎర్రాయిపేట సమీపంలోని ఇసుక క్వారీలను సోమవారం పరిశీలించి అక్రమ ఇసుక దందా, సన్నబియ్యం దందాలు ఆపాలని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక క్వారీల్లో అక్రమాలు జరిగితే సహించేదిలేదన్న మంత్రి, ఇసుక కాంట్రాక్టర్లు హద్దులు దాటి తీస్తున్నా కూడా చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సాంబగౌడ్, నాయకులు విద్యాసాగర్, సాధిక్, సురేశ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రెవెల్లి మహేశ్, అనిల్, నవాజ్, నాయిని సతీశ్, సురేశ్‌రెడ్డి, పాల్గొన్నారు.

చేపల వేట నిషేధం

మంచిర్యాలఅగ్రికల్చర్: జిల్లాలో జూలై, ఆగస్టు నెలలో చేపల వేట నిషేధమని జిల్లా మత్స్య శాఖ అధికారి ఆర్.అవినాష్ ప్రకటనలో తెలిపారు. చేపల ప్రత్యుత్పత్తి సమయం అయినందున చేపల వేట కొనసాగించరాదని పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు, గోదావరి నది, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, రాళ్ళవాగు–ముల్కల్ల, గొల్లవాగుప్రాజెక్టు, పోతనపల్లి, నీల్వాయి ప్రాజెక్టులలో చేపలు పట్టొద్దని తెలిపారు.

మార్కెట్‌తో ఇబ్బందులు


మంచిర్యాలఅగ్రికల్చర్: జిల్లా కేంద్రంలో ఫ్లై ఓవర్, కాలేజ్ రోడ్డు చౌరస్తా వద్ద కూరగాయల విక్రయాలతో ట్రాఫిక్‌తో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముల్కల్ల రాజిరెడ్డి మాట్లాడుతూ.. కాలేజీరోడ్డు ఓవర్ బ్రిడ్జి వద్ద వివిధ గ్రామాల నుంచి రైతులు పండించిన కూరగాయలు తీసుకొచ్చి రోడ్డుకు ఇరువైపులా విక్రయిస్తున్నారని, వాహనాల పార్కింగ్ స్థలం లేక ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. వాహనాలు నిలుపడానికి, రైతుల మార్కెట్ సౌకర్యం కోసం ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


పోలింగ్ కేంద్రం వద్ద విద్యార్థి ఓటర్లు


ఎన్నికల విధులు నిర్వహిస్తున్న విద్యార్థులు



ఓటు హక్కు వినియోగించుకుంటున్న విద్యార్థి



ఓటు వేసిన చేతి వేలిని చూపిస్తున్న విద్యార్థి

గురుకులంలో ఎన్నికలు

బెల్లంపల్లి: బెల్లంపల్లిలోని కాసిపేట ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయంలో సోమవారం ప్రజాస్వామ్య పంథాలో స్కూల్ కౌన్సిల్ ఎన్నికలు జరిగాయి. సాధారణ ఎన్నికల విధి విధానాలను అనుసరించి, విద్యార్థులు ఎన్నికల విధులు నిర్వహించి ఆసక్తికరంగా పోలింగ్ జరిపారు. గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఊటూరి సంతోష్‌కుమార్ ఎన్నికల తీరును పర్యవేక్షించారు. గురుకుల విద్యాలయంలో కెప్టెన్, వైస్ కెప్టెన్ పదవులకు ఓటింగ్ జరిగింది. ఎన్నికలపై ఆసక్తి కలిగిన విద్యార్థులు కెప్టెన్, వైస్‌కెప్టెన్ పదవుల కోసం నలుగురేసి చొప్పున ఎన్నికల బరిలో నిలబడ్డారు. వీరికి ఎన్నికల గుర్తులు కేటాయించారు. రహస్య పద్ధతిలో నిర్వహించిన పోలింగ్‌లో ఓటువేసి బ్యాలెట్ పత్రాన్నీ బాక్స్‌లో వేశారు. రిటర్నింగ్ అధికారి నామినేషన్ పత్రాలు స్వీకరించగా ఎన్నికల నిర్వహణ కోసం ప్రిసైడింగ్ అధికారి, పోలింగ్ అధికారి, మైక్రో అబ్జర్వర్లు, పోలింగ్ బూత్ ఏజెంట్లను నియమించారు. ఒక్కో విద్యార్థి ఓటరుకు చూపుడు వేలుపైన సిరా చుక్క వేసి ప్రజాస్వామిక ఎన్నికల విధానాన్ని పాటించారు. ఎన్నికల పోలింగ్‌ను తాళ్లగురిజాల ఎస్సై సీ.హెచ్.రమేష్, ఏఎస్సై అలీ పరిశీలించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో గురుకుల అధ్యాపకులు ఎస్.రమేష్, పి.నరేందర్, ఏ.శైలజ, ఎల్.శ్రీనివాస్, ఎస్.మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతీ ఉద్యోగికి విరమణ తప్పనిసరి

- కలెక్టర్ కుమార్‌దీపక్


దంపతులను సన్మానిస్తున్న కలెక్టర్ కుమార్‌దీపక్

మంచిర్యాలఅగ్రికల్చర్: ప్రజల్లో మమేకమై సేవలు అందించే ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులుగా పనిచేస్తూ విరమణ పొందిన ఈ రాజేశ్వరి దంపతులను జిల్లా అధికారులతో శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులకు అన్యాయం చేశారంటూ ఆందోళన

- ప్రజావాణిలో అధికారులను నిలదీసిన ప్రజలు


అధికారులను నిలదీస్తున్న ప్రజలు

భీమారం: ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అర్హులకు అన్యాయం చేశారని, అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వలేదని భీమారం గ్రామానికి చెందిన పలువురు సోమవారం జరిగిన ప్రజావాణికి వెళ్లి అధికారులను నిలదీశారు. అధికారులు మొదట ప్రకటించిన జాబితాలో పేర్లు ఉన్నాయని, ఇటీవల ఇళ్లు ఎంపికైన జాబితాలో తమ పేర్లు లేవని లబ్ధిదారులు ఆందోళన చేశారు. అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి పేర్లు తొలగించారని ఆరోపించారు. ఈ విషయంలో తహసీల్దార్ సదానందం సమాధానమిస్తూ.. త్వరలో అందరికీ ఇళ్లు వస్తాయని హామీ ఇవ్వగా, దీంతో వారు శాంతించారు.

మరమ్మతు మరిచారు..!



భీమారం: మండలకేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల భోజనశాల పైకప్పు రేకులు కొట్టుకుపోయి నెలలు గడుస్తున్నా, సంబంధిత అధికారులు మరమ్మతు చేపట్టడం లేదు. పైకప్పు కొట్టుకుపోయిన విషయం ఉట్నూరులోని గిరిజనాభివృద్ధి శాఖ అధికారులకు తెలిసినప్పటికీ స్పందించకపోవడం చాలా బాధాకరమని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఒక వైపు జెడ్పీ, మండల పరిషత్ పాఠశాలల భవనాలకు వేసవి కాలంలో ప్రభుత్వం మరమ్మతు చేసి సుందరీకరించారు. కానీ గిరిజన విద్యార్థులు చదువుకొనే ఆశ్రమ పాఠశాల గురించి అధికారులు నిర్లక్ష్యం వహించడం బాధాకరమని వాపోతున్నారు. భోజనం చేసే సమయంలో వర్షం వస్తే నానా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని, భోజనశాలకు మరమ్మతు చేపట్టాలని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

సమాచారం

దరఖాస్తుల ఆహ్వానం

కోటపల్లి: మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో తాత్కాలిక పద్ధతిలో గంటల ప్రాతిపదికన గణితం సబ్జెక్ట్ ఉపాధ్యాయ పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ వరకు బోధించాలని, అర్హులైన అభ్యర్థులు ఈ నెల 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దండేపల్లి: మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 85సీట్లు అందుబాటులో ఉన్నాయని హాస్టల్ వార్డెన్ మనోజ్ తెలిపారు. ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మంచిర్యాలఅర్బన్: స్థానిక అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్(యూఆర్ఎస్)లో ఖాళీగా ఉన్న స్కావెంజర్ పోస్టుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డీఈవో యాదయ్య తెలిపారు. కాంట్రాక్టు పద్ధతిన పనిచేసేందుకు అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 4వరకు డీఈవో కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. స్కావెంజర్ పోస్టుకు స్థానిక, జిల్లాకు చెందిన అభ్యర్థులు పదో తరగతి అర్హత కలిగి ఉండాలన్నారు.

విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి

నెన్నెల: మండలంలోని చిన్నవెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొంపెల్లి గ్రామానికి చెందిన రైతు జక్కుల రాజేష్ పాడి ఆవు సోమవారం సాయంత్రం విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. మృతి చెందిన ఆవు విలువ రూ.40వేల వరకు ఉంటుందని, ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరారు. విద్యుత్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. న్యాయం జరిగేలా చూస్తామని, రైతును ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

అన్ని విధాల అభివృద్ధి కోసం కృషి

- ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

జన్నారం: మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండల కేంద్రంలో రూ.35.5లక్షలతో మంజూరైన ఇరిగేషన్ భవన నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండి అధికారులు సేవలందించాలని సూచించారు. అభివృద్ధి పనులను అంచెలంచెలుగా పూర్తి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ విఠల్, డీఈ వెంకటేశ్వర్లు, జన్నారం, దండేపల్లి జేఈలు శ్రావణ్‌కుమార్, జీ.శ్రావణ్‌కుమార్, తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఏఎంసీ చైర్మన్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, నాయకులు ఇసాక్, మోహన్‌రెడ్డి, సతీశ్‌కుమార్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఓసీపీలో రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం


శరత్‌బాబును సన్మానిస్తున్న జీఎం శ్రీనివాస్

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఓసీపీలో రిటైర్డ్ అయిన ఉద్యోగులను ఏరియా జీఎం ఎం. శ్రీనివాస్ సన్మానించారు. ఓసీపీపై సోమవారం జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు సీహెచ్ శరత్‌బాబు(ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్), అట్కపురం శంకర్(జనరల్ అసిస్టెంట్)లను జీఎం శాలువాతో సత్కరించి వారు కంపెనీలో చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఓసీపీ పీవో వెంకటేశ్వర్లు, మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ అధికారి శ్రీధర్, సీనియర్ పీవో ఓంకార్‌బాబు, ఏఐటీయూసీ నాయకులు చంద్రమోహన్, లచ్చన్న పాల్గొన్నారు.

రిటైర్డ్ అధికారులు, కార్మికులకు సన్మానం

శ్రీరాంపూర్/బెల్లంపల్లి/జైపూర్: బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం సుశాంత్ సహా, శ్రీరాంపూర్ వీటీసీ మేనేజర్ కల్లూరి వెంకట రామారావు సోమవారంతో రిటైర్డ్ అవుతుండగా వారిని, నస్పూర్ కాలనీలోని డిస్పెన్సరీలో రిటైర్డ్ అయిన సీనియర్ వైద్యుడు వేదవ్యాస్‌ను శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు. ఆర్కే 6 గనిలో రిటైర్డ్ అయిన ఉద్యోగులు తోడే బాబు, హనుమాండ్లను ఆ గని మేనేజర్ కాదాసి శ్రీనివాస్ ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఆర్కే 7గనిలో రిటైర్డ్ అయిన సకినాల చంద్రయ్య, కోళ్ల రాజయ్య, రాసపల్లి శంకర్‌లను గని మేనేజర్ తిరుపతి ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమాల్లో ఏరియాల అధికారులు, కార్మికులు పాల్గొన్నారు. మందమర్రి ఏరియా శాంతిఖనిలో రిటైర్డు కార్మికులు కన్వేయర్ ఆపరేటర్ కె.రామ్ కొమరయ్య, జనరల్ అసిస్టెంట్ తుమ్మాటి శ్రీనివాస్ దంపతులను గని మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా, ఉద్యోగులు పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. జైపూర్‌లో గల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటు డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పదవీ విరమణ పొందిన మధుసూదన్‌రెడ్డి, అసిస్టెంట్ సూపరింటెండెంట్‌గా పదవీ విరమణ పొందిన మారుతిప్రసాద్‌ను అధికారులు సన్మానించారు. ఎస్టీపీపీ జీఎం శ్రీనివాసులు, వోఅండ్ఎం చీఫ్ జెన్‌సింగ్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సౌకర్యాలు మెరుగుపర్చాలి

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని కంపెనీ క్లబ్‌లు, ఫంక్షన్ హాళ్లలో సౌకర్యాలు మెరుగుపర్చాలని ఐఎన్టీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు ఆధ్వర్యంలో నాయకులు సోమవారం శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఓటు జీఎం సత్యనారాయణను కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆ యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు పాల్గొన్నారు.

బొగ్గుబాయి వార్తలు

కార్మిక సమస్యలపై సమావేశం

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలోని జీఎం కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకులతో జీఎం దేవేందర్ సోమవారం నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పలు సమస్యలు జీఎం దృష్టికి తీసుకెళ్లగా తమ పరిధిలోని సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని జీఎం హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్వోటు జీఎం విజయప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఐఈడీ కిరణ్‌కుమార్, డీవైజీఎం సివిల్ రాములు, ఏఐటీయూసీ నాయకులు సత్యనారాయణ, అక్బర్ అలీ, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

ఉద్యోగులకు మెరుగైన వైద్యం

శ్రీరాంపూర్: కంపెనీ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ తెలిపారు. నస్పూర్‌కాలనీ డిస్పెన్సర్‌లో రూ.3లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన స్పైరో మెట్రీ, ఆడియో మెట్రీ వైద్య పరికరాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఉద్యోగులకు వ్యాధినిర్ధారణ పరీక్షలు చేయడానికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, డీవైసీఎంఓ డాక్టర్ రమేశ్ బాబు, వైద్యులు పాల్గొన్నారు.

కాలువల కబ్జాపై తహసీల్దార్‌కు వినతి

వేమనపల్లి: మండల కేంద్రంలోని నీల్వాయి ప్రాజెక్టు ఎడమ కాలువకు చెందిన 5ఆర్ డిస్ట్రిబ్యూటరీ కాలువ కబ్జాకు గురైందని రైతులు సోమవారం తహసీల్దార్ సంధ్యారాణికి ఫిర్యాదు చేశారు. 5ఆర్ కాలువ వెంట రైతుల అవసరాలకు, ఇరిగేషన్, కాంట్రాక్ట్ సిబ్బంది వెళ్లేందుకు వీలుగా కాలువ పొడవునా రోడ్డు కోసం స్థలం వదిలారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రోడ్డు స్థలాన్ని పక్కనే ఉన్న రైతులు కబ్జా చేసి సాగు చేస్తున్నారన్నారు. దీంతో లోపలి వైపు ఉండే రైతులకు దారిలేక ఇబ్బంది పడుతున్నారని మందు బస్తాలు, దిగుబడికి వచ్చిన పంట, అరకలతో లోపలికి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఇరిగేషన్, తహసీల్దార్ సిబ్బంది స్పందించి 5ఆర్ కాలువ వెంట రోడ్డు తీయాలని కోరారు.

హాజీపూర్‌లో హిస్టరీ షీటర్స్ డే

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన హిస్టరీ షీటర్స్ డే కార్యక్రమంలో భాగంగా రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లను స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. షీటర్ల పూర్వపరాలు తెలుసుకొని ప్రస్తుత వృత్తి, నివాసం వివరాలు ఆరా తీశారు. షీటర్ల ఫొటోలు తీసుకొని అప్‌డేట్ చేయడంతో పాటు వారు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గనకుండా హెచ్చరించారు. సత్ప్రవర్తన కలిగిన వారి హిస్టరీ షీట్లను ఉన్నతాధికారుల అనుమతితో మూసివేయనున్నట్లు ఎస్సై స్వరూప్‌రాజ్ వివరించారు. స్టేషన్ పోలీస్ సిబ్బంది, షీటర్లు పాల్గొన్నారు.

'మంచిర్యాల'లో డివిజన్ల వివరాలు

21వ డివిజన్: ఎంసీసీ చౌరస్తా నుంచి రైల్వేట్రాక్ మీదుగా జాఫర్‌నగర్, హైటెక్‌సిటీ ఫేస్ 2 లేఔట్, ఎఫ్‌సీఐ గోదాం బ్యాక్ సైడ్ నుంచి ఎంసీసీ చౌరస్తా.

22వ డివిజన్: రాజీవ్‌నగర్ 60ఫీట్ల మాస్టర్ ప్లాన్ రోడ్డు నుంచి రైల్వేట్రాక్ కుడివైపు మీదుగా వేముల బస్తీ 60ఫీట్లు, 80ఫీట్లు రోడ్డు మీదుగా రైల్వేట్రాక్ పక్కన గాంధీనగర్, సప్తగిరి కాలనీ, శ్రీలక్ష్మీ గణపతి గుడి, చర్చి రోడ్డు రైల్వే ట్రాక్.

23వ డివిజన్: దొరగారిపల్లె రైల్వే ట్రాక్ నుంచి తోళ్ల వాగు, శివసాగర్ చెరువు, ఊర చెరువు, తిలక్‌నగర్ చెరువుల మీదుగా సూర్యనగర్ రోడ్డు నంబర్ 1, దొరగారిపల్లె రైల్వే గేట్.

24వ డివిజన్: జాతీయరహదారి 363వద్ద రైల్వే ట్రాక్ నందనవనం పార్కు వెనుక వైపు రోడ్డు, ప్రాణహిత స్టేడియం రోడ్డు, శివసాగర్ చెరువు, నస్పూరు శివారు బౌండరీ జాతీయరహదారి 363రైల్వే ట్రాక్.

25వ డివిజన్: ప్రాణహిత స్టేడియం నుంచి నస్పూరు కాలనీ రోడ్డు మీదుగా శంకరమ్మ కిరాణం క్వార్టర్ నంబర్ ఎన్‌డి 3493.

26వ డివిజన్: తెలంగాణ క్రీడాప్రాంగణం నుంచి నందనవనం పార్కు బౌండరీ లైన్ మీదుగా ఆదర్శ నగర్ కమాన్ సీసీసీ మెయిన్ రోడ్డు నుంచి ఆదర్శనగర్ రోడ్డు నంబర్ 2కమాన్, వెంకటేశ్వర గుడి రోడ్డు నుంచి షిర్కే జంక్షన్ ఓవర్‌హెడ్ ట్యాంక్ రోడ్డు, తెలంగాణ క్రీడా ప్రాంగణం.

27వ డివిజన్: ఎస్‌సీసీఎల్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆఫీస్ మీదుగా హనుమాన్ గుడి రోడ్డు, ఆంధ్రా బ్యాంక్ ఏటీఎం, సంగమల్లయ్యపల్లి రోడ్డు నుంచి ఎస్ఆర్ గార్డెన్, తిరుమల రైల్ మిల్, ఓల్డ్ రాయల్ టాకీస్ ఎక్స్ రోడ్డు, ఆదర్శనగర్ కమాన్.

28వ డివిజన్: పాలిటెక్నిక్ కాలేజీ రోడ్డు నుంచి జాతీయ రహదారి 363 సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కృష్ణకాలనీ నుంచి రైల్వేట్రాక్, చర్చి ఫిష్ మార్కెట్ రోడ్డు నుంచి పాలిటెక్నిక్ కాలేజీ.

29వ డివిజన్: జాతీయ రహదారి 363సమీపంలోని చర్చి, ఆర్కె 6కాలనీ, కటిక దుకాణాల ఏరియా, విద్యామందిర్ రోడ్డు, సబ్‌స్టేషన్ రోడ్డు శ్రీరాంపూర్ బస్టాండ్, ఫారెస్టు ఏరియా, రైల్వే బ్రిడ్జి, ఎస్ఆర్పీ 3 రోడ్డు, రైస్ గోడౌన్స్, జాతీయ రహదారి 363 చర్చి.

30వ డివిజన్: ఎస్సార్పీ 3ఎక్స్‌రోడ్డు నుంచి రైల్వే ట్రాక్ మీదుగా రైల్వే బ్రిడ్జి వరకు, జాతీయరహదారి ఏఎస్ఆర్ఆర్ మెయిన్ రోడ్డు.

31వ డివిజన్: గాంధీనగర్ జాతీయ రహదారి 63మీదుగా మజీద్ వాడ, శ్రీరాంపూర్ బస్టాండ్ ఏరియా, ఫారెస్టు ఏరియా, గాంధీనగర్ ఏరియా మీదుగా జాతీయ రహదారి.

32వ డివిజన్: సీసీసీ మెయిన్ రోడ్డు నుంచి రైస్ గోడౌన్స్ రోడ్డు, ఎస్ఆర్ఆర్ నగర్ మెయిన్ రోడ్డు మీదుగా జాతీయ రహదారి 63నుంచి సీసీసీ ఎక్స్ రోడ్డు కార్నర్ మీదుగా మెయిన్ రోడ్డు.

33వ డివిజన్: ఆదర్శనగర్ రోడ్డు నంబర్ 2కమాన్ మీదుగా సీసీసీ మెయిన్ రోడ్డు ఎస్ఆర్ గార్డెన్ రోడ్డు మీదుగా నాలా బౌండరీతో సీసీసీ మెయిన్ రోడ్డు నుంచి ఎక్స్‌రోడ్డు. జగదాంబ కాలనీ మీదుగా పార్కు, సీఈఆర్ క్లబ్ వెనుకభాగం.

34వ డివిజన్: శ్రీ వేంకటేశ్వర, సరస్వతీ మాతా గుడి నుంచి సీఈఆర్ క్లబ్ వెనుక రోడ్డు మీదుగా డ్రెయినేజీ బౌండరీతో క్వార్టర్ ఎస్‌డీ 16, సీ 10, ఎస్‌డీ 251క్వార్టర్ల మీదుగా ఎస్డీ క్వార్టర్ 436.

35వ డివిజన్: తాళ్లపల్లి చౌరస్తా రోడ్డు నుంచి క్వార్టర్ నంబర్ 2316నుంచి క్వార్టర్ నంబర్ ఎన్‌డీ 2316వరకు శ్రీరామచంద్ర మిషన్ రోడ్డు, కార్తికేయ టెంపుల్ మీదుగా తాళ్లపల్లి చౌరస్తా.

36వ డివిజన్: ఊర చెరువు, తిలక్‌నగర్, శివసాగర్ చెరువుల నుంచి రోడ్డు నంబర్ 1 శ్రీరాం కాలనీ మీదుగా అంగన్‌వాడీ స్కూల్, మజీద్ రోడ్డు నుంచి సీఎస్ఐ చర్చి వరకు వాటర్ ట్యాంక్ రోడ్, తోళ్ల వాగు నస్పూరు శివారు.

37వ డివిజన్: తోళ్లవాగు నుంచి మొదలై జాతీయ రహదారి తెలంగాణ తల్లి విగ్రహం, నస్పూరు ఊర చెరువు సరిహద్దు, ఎఫ్‌సిఐ కాలనీ ఎంట్రన్స్, రిలయన్స్ డిజిటల్ తోళ్లవాగు నస్పూరు శివారు.

38వ డివిజన్: తిలక్‌నగర్ చెరువు 60ఫీట్ల రోడ్డు నుంచి తోళ్లవాగు గర్మిళ్ల శివారు జాతీయ రహదారి 63వరకు, ఎస్ఆర్ఆర్ కాలనీ నుంచి జియో పెట్రోల్ బంక్, శ్రీశ్రీనగర్ చర్చి రోడ్డు, భగత్‌సింగ్ నగర్, చున్నంబట్టి కమాన్ మీదుగా వినాయక నగర్, సూర్యనగర్.

39వ డివిజన్: అశోక్‌రోడ్డు మీదుగా పోచమ్మ చెరువు సరిహద్దు నాలా, 60ఫీట్ల రోడ్డు నుంచి సూర్యనగర్, వినాయకనగర్ ముగింపు, బృందావన కాలనీ, సీతారం కాలనీలోని కొంత భాగం నుంచి అశోక్ రోడ్డు పాత వసంత టాకీస్.

40వ డివిజన్: ఫ్లై ఓవర్ బ్రిడ్జి భగవంతం వాడ మజీద్, సాయికుంట, లక్ష్మీనగర్, సాయికుంట చెరువు బౌండరీ నుంచి రైల్వే ట్రాక్ అక్కడి నుంచి ఫ్లై ఓవర్ బ్రిడ్జి భగవంతం వాడ.

41వ డివిజన్: గోదావరి పుష్కరఘాట్ కమాన్ నుంచి శిశు మందిర్ స్కూల్ దగ్గరలోని రైల్వే ట్రాక్ మీదుగా గర్మిళ్ల శివారు, గోదావరి రోడ్డు, కాలేజీరోడ్డు, నర్సింగ్ కాలేజీ, గోదావరి పుష్కరఘాట్.

42వ డివిజన్: టీచర్స్ కాలనీ రోడ్డు ప్రభుత్వ మెడికల్ కాలేజీ నుంచి గోదావరి రోడ్డు, హరినిలయ రోడ్డు వరకు, గర్మిళ్ల శివారు నుంచి కల్వర్టు ముగింపు.

43వ డివిజన్: ఐబీ చౌరస్తా నుంచి జాతీయరహదారి 63 నుంచి గోదావరి పుష్కరఘాట్ కమాన్, కాలేజీరోడ్డు, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రహరి గోడ మీదుగా మార్కండేయ గుడి నుంచి ఐబీ చౌరస్తా.

– మంచిర్యాలటౌన్

మరిన్ని డివిజన్ల వివరాలు రేపటి సంచికలో...

- **బడి తెరిచారు**

లక్సెట్టిపేట: మండలంలోని కొమ్ముగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు రాకపోవడంతో గత సంవత్సరం మూసివేశారు. ఈ యేట విద్యార్థుల సంఖ్య పెరగడంతో ఎంఈవో శైలజ సోమవారం పాఠశాలను పునఃప్రారంభించారు. విద్యార్థులు పాఠశాలకు వస్తేనే కొనసాగుతుందని సూచించారు. కాంప్లెక్స్ చైర్మన్ తిరుపతి, సీఆర్పీ విద్య, ఉపాధ్యాయులు సంధ్యారాణి, కార్యదర్శి సురేందర్ పాల్గొన్నారు.

- **కంటి వైద్యశిబిరం**

పాతమంచిర్యాల: జిల్లా కేంద్రంలోని గీతా అధ్యయన మండలిలో లయన్స్ క్లబ్ మంచిర్యాలశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 180మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 87మందికి కంటి శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు నిర్ధారించారు. లయన్స్ క్లబ్ మంచిర్యాలశాఖ సామాజిక కార్యక్రమాలు నిర్వహించినందుకు ప్రశంసాపురస్కారానికి ఎంపికైందని లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్టు 320గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

- **ఎన్నికల హామీలు నెరవేర్చాలి**

మందమర్రిరూరల్: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు.

- **కేవీ ప్రిన్సిపాల్‌కు ఘనంగా వీడ్కోలు**

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుడిపేటలో గల కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ జక్కుల ప్రసాద్ సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. కేవీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రసాద్ దంపతులను విద్యాలయం అధ్యాపకులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించారు.

- **జీవో 49 రద్దు చేయాలని వినతి**

జన్నారం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 49 రద్దు చేయాలని సోమవారం ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

దండేపల్లి: ఆదివాసీలను అడవికి దూరం చేసే విధంగా ఉన్న జీవో 49 రద్దు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దండేపల్లి మండలం కోయపోచగూడలో సోమవారం ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఆదివాసీ సంఘాల నాయకులు ఎల్లయ్య, రమేష్, పోషం పోసవ్వ పాల్గొన్న ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి రంజిత్ మద్దతు పలికారు.